# CapBuild

*Capacity Buliding through Excellence in Education & Holistic Learning*




**S.H.K.V.P.B.T.SCHOOL**

**e-magazine no.1-1, April 22**



# ఓం శ్రీ గురుభ్యోనమః



అశ్రమ వ్యవస్థాపకులు, సర్వసమర్థ సద్గురుదేవులు
పరమపూజ్యులు
శ్రీశ్రీశ్రీ హనుమత్ కాళీవరప్రసాద్ బాబుజీ మహారాజ్ వారు.



ప్రస్తుత పీఠాధిపతి పరమ పూజ్యులు
శ్రీశ్రీశ్రీ యోగిని శ్రీచంద్రకాళీప్రసాదమాతాజీ

నేటి సమాజంలో సమకాలీన పరిసితులలో విద్య, వైద్య సమగ్రాభివృద్ధి ఎంతైనా అవశ్యకమని శ్రీబాబూజీ మహారాజ్ వారు నొక్కి చెపుతుండేవారు. జాతి, కుల, మతాలకతీతముగా సామాన్యులకు, సంపన్నులకు సమానముగా, గ్రామీణపట్టణాది విద్యార్థులందరికీ ఒకే విధమైన విద్యను అనుభవముతో కూడిన అధ్యాపకులు ప్రణాళికా బద్ధముగా రూపొందించిన కార్యక్రమాల ద్వారా అందించాలనే మహదాశయంతో శ్రీబాబూజీ వారి అనుగ్రహ మహదాశీర్వాదములతో 1981 సంవత్సరం లో సాపింపబడిన విద్యాలయము "శ్రీ హనుమత్ కాళీ వరప్రసాద బాబు ట్రస్ట్ స్కూలు". ఇక్కడ పసి మనస్కులైన విద్యార్థినీ, విద్యార్థులు నైపుణ్యత, అధ్యాత్మిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, అత్యుత్తమ పౌరులుగా అనేక రంగములలో దేశ విదేశములలో ఉత్తమ సానములో రాణించాలని వారి 'భవిష్య జీవనం' రాబోయే తరములలో అత్యంత ఉత్తమముగా వెలుగొందే విధముగా ఉండాలనేదే మా ఆశయము.

విద్యార్థులలో ఉండే ఆసక్తి, నిబద్ధత, తెలివి తేటలు, ప్రజ్ఞా పాటవాలను వెలికి తీసి వారి మెదడుకు పదును పెట్టే విధంగా రూపొందించిన చిన్న కార్య క్రమములో ఒక భాగమే ఈ e-magazine ప్రచురణ.

## Objectives:

* To tap and channelize latent talents, creativity and aspirations of the children through stories, plays, poems, essays, puzzles, drawing etc.,
* To provide additional communication medium amongst children, teachers, management and parents.

## EDITORIAL BOARD

**Sri.K.S.SaiBaba, IFS(Retd)**
**Chief Editor &Correspondent**

**Dr.P.Raghavendra Rao, Ph.D (IIT-B)**
**Advisor**

**Sri.C.Roopkumar, M.Com**
**Admin,Logistics & PR**

**Sri.V.S R K V Prasad**
**Production & Designing**

**Smt.B.Srilakshmi,**
**Co-Ordinator**

**Smt.V.Anasuya, Telugu Teacher**
**Sri.K.Nagaraju, English Teacher**

**Student Editors:**
**P.Mukund(5th class)**
**Ch.Lahari(6th class)**
**D.DurgaCharan(7th class)**
**N.Priyadharshini(8th class)**
**V.Vedesh(8th class)**
**P.Dhatri(9th class)**
**Cover Picture: M.Pravallika (9th class)**

## శ్రీ మాతాజీ వారి ఆశీర్వాదపూర్వక సందేశము

పరమ దయాళువు, సర్వేశ్వరుడయిన భగవంతుడు ప్రతి బాలుడు లేక బాలికకు స్వతః సిద్ధమైన ప్రజ్ఞాపాటవాలను, సృజనాశక్తిని, నైపుణ్యతను ప్రసాదించాడు. పలుమార్లు విద్య యొక్క ప్రాముఖ్యతను ఆవశ్యకతను యెంతో నొక్కి వక్కాణించే శ్రీబాబుజీ మహరాజ్ వారి మహదాశయంతో స్థాపింపబడిన మన విద్యాలయ విద్యార్థులు (అధ్యాపకుల సహాయంతో) ఒక మాసపత్రికను (తెలుగు-ఇంగ్లీషు ఆన్ లైన్ మ్యాగజైన్) తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం. దానిలో వారి ప్రతిభ,పాటవాలను పెంపొందించే విధంగా ఎన్నో కథలు, వ్యాసాలు, పజిల్స్, నీతిపద్యాలు, డ్రాయింగ్స్, నాటికలు యింకా ఎన్నో విషయాలు ఉంటాయని, అలాగే అవి వారి ఊహలను, సృజనాత్మకతను, భావుకతను వెలువరించి వారి సమగ్రవ్యక్తిత్వ వికాసం పెంపొందే విధంగా ఉంటాయని ఆశిస్తూ, సమర్థసద్గురుదేవుల ఆశీస్సులు పుష్కలంగా వారికి ఉంటాయని ఆశీర్వదిస్తూ...

మాతాజీ

## WHAT DO YOU FIND INSIDE

1.ప్రపంచాన్ని హడలెత్తించిన కరోనా.....

2.In pursuit of science.

>About Forensic Lab
>Science Day celebrations

3.ఆణిముత్యాలు

> స్టార్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్
> పరివర్తన (కథ)

4.Brain Teasers.

> 1.Find 10 chemical elements
> 2.Crossword
> 3.Guess what?

5. మెదడుకు మేత

> అనప కూర (కథ)

6.Art time


7.Special Events

8.పేరెంట్స్ & టీచర్స్ కాలమ్

## FROM EDITORIAL DESK..

మన ఆశ్రమ పాఠశాల నందు విద్యనభ్యసించుచున్న విద్యార్థుల యొక్క ప్రతిభ, పాటవాలను వెల్లడించేందుకు ఈ పత్రిక లో వివిధ విషయాలను పొందుపరిచాము. అవి చదువుతున్న కొలది పాఠకులలో కొత్త ఉత్సాహాన్ని కలుగ చేయటానికి సహాయ పడుతుందని ఆశిస్తున్నాము. ఇందులో కథలు, చిత్రాలు, పజిల్స్ మొ. చిన్నారులచే రూపొందించబడి ప్రచురితమవుతున్నాయి. ఇలాంటి ఆవిష్కరణలు ఇంకా ఎన్నెన్నో చేయటానికి పాఠకులు మీ యొక్క అమూల్యమైన సలహాలు సంప్రదింపులతో మన చిన్నారులకు స్పూర్తి కలిగిస్తారని ఆశిస్తూ...

వి.అనసూయ






An investment in knowledge pays the best interest.

# కరోనా

కరోనా అనేది చైనా దేశంలోని "వూహాన్" పట్టణం లో పుట్టింది. ఇప్పుడు ప్రపంచం నలుమూలలా వ్యాపించింది. మానవ శరీరంలో ప్రవేశించి శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి ని తగ్గించి, ఒకరి నుండి ఒకరికి సోకి ఇబ్బందులకు గురి చేసింది. దానివల్ల చాలా మంది నిరుద్యోగులు అయ్యారు. కొన్ని లక్షల మంది మరణించారు. ఇప్పుడు చాలా ఇళ్లల్లో రోజులు గడవటానికి కూడా కష్టం అయింది. మన దేశ ప్రజలు విదేశాల నుండి మన దేశానికి రాలేక పోయారు. ప్రపంచం అంతా ఇంత కష్టం తో ఉంటే కొంత మంది పిల్లలు పాఠశాల లు తెరవకూడదని కోరుకుంటున్నారు. ఇంటి వద్ద ఉండి వారి మేధా శక్తి ని కోల్పోతున్నారు. ఇప్పుడు వాళ్ళు వాళ్ళ అమ్మా, నాన్నల వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా జీవిస్తున్నారు. కానీ వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడవలసిన సమయం వస్తే వాళ్ళకు తెలిసి వస్తుంది. పాఠశాలలు పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఆన్లైన్ తరగతులు నిర్వహించాయి. పిల్లలు ఆన్లైన్ తరగతులు అని తల్లిదండ్రుల కు చెప్పి ఆన్లైన్ తరగతులకు హాజరు అవకుండా ఫోన్ లో అవసరం లేని ఆటలు ఆడారు. చాలా సమయం ఫోన్ లు చూడటం వలన వారి కంటి చూపు దెబ్బతింటుంది.

ఇప్పుడు కరోనా తగ్గింది అనుకునే లోపు "ఒమిక్రాన్" అనే కొత్త వైరస్ వచ్చింది. ఇది కరోనా కన్నా మూడు రెట్లు అధికంగా వ్యాపిస్తుంది.

కరోనా అంటే కిరీటం అని అర్థం. ఈ సూక్ష్మ జీవిని ఎలక్ట్రానిక్ పరికరంలో చూసినపుడు కిరీటం ఆకృతి లో కనిపించడం తో ఆ పేరు పెట్టారు. కరోనా 'క్రౌస్' అనే లాటిన్ పదం నుంచి వచ్చింది. ఈ కరోనా వలన మాస్కులు, శానిటైజర్ లు ఉపయోగించ వలసి వచ్చింది. ఎట్టకేలకు వాక్సిన్ తయారు చేశారు. ఇది మూడు డోసుల ప్రక్రియ గా వచ్చింది. దీని వల్ల మరణాల సంఖ్య తగ్గింది.

కరోనా ప్రపంచం లో విలయ తాండవం చేస్తున్న కాలంలో లాక్ డౌన్ పెట్టటం వలన పోలీసులు వారి కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా అందరిని జాగ్రత్తగా చూసుకున్నారు.

ఉమా వెంకటేష్ (7వ తరగతి)



# FORENSIC LAB

**What is forensic lab?**

A forensic lab is a scientific lab specializing in forensic science. It performs different chemical, biological and microscopic analysis on the evidences taken from the crime scene. Explore possible links between suspects and criminal activity.

**Identification of evidences**

Evidence can come from varied sources from genetic material or trace chemicals to dental history or fingerprints. Evidence can serve many roles in an illicit substance, identify remains or reconstruct a crime.

**Collection of evidences**

Crime scene investigator, collect evidence such as fingerprints, footprint, tire tracks, blood and other body fluids, hair, fibers.

**Analysis**

The evidence taken from the crime scene will be analyzed in the lab. By different processes we can do analysis of the evidence

**Advantages of forensic department**

1.Biometric technology is combined with forensics which helps to identify the finger print of the criminal on the objects present in the crime scene.

2.Clinical forensic medicine is useful in finding out child abuse, defensive wounds on a victim, gunshot wounds, injury patterns in domestic violence victims.

3.With the help of certain computer tools, it is possible to control cybercrime. This is done through packet sniffing, IP address tracking. This is called computer forensic.

P.Dhatri(9th class)

# SCIENCE DAY

On National Science Day (28.2.22) 68 science experiments (63 P.S & 5 N.S) were exhibited from morning 10:30A.M to evening 4:30P.M.








The best exhibit in each category (high school and primary) were selected for prizes.



**Any one who has never made a mistake has never tried anything new.**

## స్టార్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్

శ్రీ శ్రీ శ్రీ హనుమత్ కాళీ వర ప్రసాద్ బాబు ట్రస్ట్ స్కూల్ నందు మూడవ తరగతి చదువుతున్న యం.ప్రదీపకుమార్ ఒక రోజు ఆటలు ఆడే సమయం లో ఆట స్థలంలో నడుస్తున్నపుడు తన కాలి కింద ఏదో పేపర్ ఉన్నట్లు గమనించి కాలి కింద చూడగా ఆ పేపర్ మీద "జాన్" అని పేరుంది. ఇంకా అందులో 1000 రూపాయలు కూడా ఉన్నాయి. ఆ ప్రదీప్ అక్కడ ఉన్న అందరిని జాన్ ఎవరు అని అడుగగా ఎవరు తెలియదని చెప్పారు.



యం.ప్రదీపకుమార్ s/o నాగజ్యోతి, బ్రహ్మయ్య

స్కూల్ సమయం అయిపోయినందున ఇంటికి వెళ్లి వాళ్ళ తల్లిదండ్రుల కు జరిగినదంతా చెప్పి, మరునాడు తిరిగి ఆ డబ్బు తీసుకు వచ్చి తనకు ఆ డబ్బు ఆట స్థలం లో దొరికింది అని చెప్పి ఆ డబ్బు స్కూల్ యాజమాన్యానికి అప్పగించాడు. ఇంత చిన్న వయసు లో అతని నిజాయితీ ని మెచ్చుకుని స్కూల్ యాజమాన్యం వారు అతనిని స్టార్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ (2021-2022) గా ప్రకటించారు.

## పరివర్తన కథ

ఒక ఊరిలో రాము అనే ఒకతను ఉండేవాడు. అతను సైకిల్ రిపేర్ షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతని ఆదాయం అంతంత మాత్రమే. ఇదిలా ఉండగా అతని కొడుకు సోము, ఆడుకుంటూ ఒకసారి తన చేతిలోని మేకులను షాపుముందు పడవేసుకున్నాడు. అవి తీసే లోపు ఒక కారు మేకుల మీదుగా వెళ్ళింది. ఆ కారు పంక్చరు అయి అక్కడికే రిపేరుకు వచ్చింది. అప్పుడు రాము కు ఒక ఆలోచన వచ్చింది. ఇక రోజూ కొన్ని మేకులు రోడ్డు మీదవేయటం ప్రారంభించాడు. వాటివలన పంక్చరు అయిన వాహనాలు రిపేర్ చేసి అధికంగా సంపాదించ సాగాడు. ఇదిలా ఉండగా ఒక రోడ్డు ప్రమాదంలో తన కొడుకుకి తీవ్ర గాయలై ఉండగా ఒకరు కారులో హాస్పిటల్ కు తీసుకువెళ్తూ రాము షాపు ముందుగా వెళ్లారు.ఎప్పటి లాగే ఆ కారుకి మేకులు గుచ్చుకుని పంక్చరు అయింది. ఇతని షాపు వద్దకు వచ్చింది. ఆ కారు రిపేరు చేస్తూ కారు లో తన బిడ్డ ఉన్నాడని గ్రహిస్తాడు రాము . గబ గబా కారు రిపేరు చేసి అతనిని అదే కారులో వైద్యాశాలకు తీసుకు వెళతారు. అతని వైద్యనికి చాలా మొత్తంలో ఖర్చు చేయవలసి వస్తుంది. ఎట్టకేలకు తన కొడుకు బ్రతుకుతాడు. ఇప్పుడు తను అక్రమం గా సంపాదించిన డబ్బులు అన్నీ అయిపోయినై. అప్పుడు రాముకి బాగా అర్థం అవుతుంది అన్యాయంగా సంపాదించ కూడదని, అది నిలవదని తెలుసుకుని పద్దతి గా జీవించ సాగాడు.

సాయి కుమార్ (8th class)


# BRAIN TEASERS

## 1.Find 10 Chemical Elements

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| C | A | O | T | P | A | J | H | B | C | D | E | R | T | T | V |
| A | R | G | E | N | T | U | M | G | G | D | E | E | H | Y | B |
| R | D | L | S | O | S | M | K | F | V | N | A | F | A | R | T |
| B | C | M | U | I | D | H | C | H | D | A | C | S | S | T | E |
| O | G | N | W | K | F | U | U | S | V | T | T | B | S | F | N |
| N | F | P | V | A | G | D | P | F | Q | R | I | Q | I | A | S |
| B | E | R | Y | L | H | I | R | L | A | I | N | C | U | S | S |
| F | G | Q | X | I | J | P | U | N | W | U | I | E | M | Z | I |
| E | I | A | Z | U | K | L | M | D | W | M | U | V | F | W | N |
| R | H | U | Q | M | Z | L | J | X | S | R | M | D | G | D | E |
| R | J | R | R | W | U | X | M | K | S | D | F | W | V | S | N |
| U | L | U | E | Y | C | N | N | C | F | G | E | E | N | M | H |
| M | K | M | R | T | V | B | J | V | F | C | V | V | B | G | F |

D.Durga charan(7th class)

## 2.Crossword



CLUES: Across

1.It has long ears & Red eyes.(6)

2.Which is called cunning animal.(3)

3.Dangerous snake which lives in water and black in color.(9)

5.Who are villains in Lion King movie.(5)

6.It is very slow like turtle.(5)

8.Which animal lives in dirty water?(3)

10.The king of forest is__(4)

Down

1.Dangerous snake which is in Brown color.(10)

4.This animal likes cheese.(3)

7.It is a fast animal like cheetah.(7)

9.What is the name of black monkey. (8)

## 3.Guess what ?

1.What is the early name of Budha?

2.Where did Mahavira die?

3.What is the northern Boundary of India?

4.Who was the founder of Mughal empire?

5.Which is the largest river in South India?

E.Manaswi(7th class)

K.Nandini(7th class)

Answers pg.no:13

# మెదడుకు మేత

జనరల్ నాలెడ్జ్

1. వింబుల్డన్ ఛాంపియన్ షిప్ ఏ ఆటలో జరుగుతుంది?

2. 13వ శతాబ్దం లో నిర్మించబడిన పాకాల చెరువు ఏ ప్రదేశంలో ఉంది?

3. విజయవంతం గా క్లోన్ చేయబడిన ఏ మొదటి క్షీరదానికి "డాలి" అనే పేరు వచ్చింది?

4. వార్షిక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కి ఆతిధ్యాన్ని ఇచ్చే సరస్సు ఏది?

5. కత్తిసాము, శిలంబం, మరియు కలరియ పట్టు అనేవి దేనిలో ఉదాహరణలు?

6. 1932 లో ఏ వ్యాపార సంస్థ ఎయిర్ ఇండియా ను స్థాపించింది?

7. 2014 లో విశాఖ పట్టణం లో సంభవించిన తుఫాన్ పేరేమిటి?

8. ఆంధ్రుల సాంఘిక చరిత్ర అనే రచన చేసిన వారెవరు?

9. బుద్ధుని జన్మస్థలం అయిన లుంబిని ఏ దేశం లో ఉంది?

10. సెప్టెంబర్ 2021 నాటికి భారత క్రికెట్ జట్టు కి ప్రధాన కోచ్ ఎవరు?

లక్ష్మి పూజిత, స్నిగ్ధ

(9వ తరగతి)

సమాధానాలు pg.no:13

## ఆనప కూర

కథ

అనగనగా ఒక ఊరిలో ఒక రైతు ఉండేవాడు. అతను ఎక్కడో ఒకసారి సొరకాయ కూర తిన్నాడు. తనకు ఆ కూర చాలా నచ్చింది. అయితే అప్పట్లో సొరకాయలు అంతగా దొరికేవి కావు.అయితే ఆ రైతు చాలా కష్టపడి సొరకాయ విత్తనాలు సంపాదించి వాటిని నేలలో నాటిచాలా భద్రంగా కాపాడుతూ, ఒక సొరకాయ పండించాడు. దానిని జాగ్రత్తగా ఇంటికి తీసుకు వెళ్లి తన భార్య కు ఇచ్చి బ్రహ్మాండ మైన కూర చేయమంటాడు. ఆ మరునాడు ఉదయం ఎప్పటిలానే రైతు పొలానికి వెళ్లి పోతాడు. పొలానికి వెళ్లినా ఎప్పుడెప్పుడు పని అయిపోయి ఇంటికి వెళ్లి సొరకాయ కూర తిందామని ఆరాట పడుతూ పని చేస్తున్నాడు.ఇంటి వద్ద అతని భార్య సొరకాయ కూర చేసి దాన్ని చూస్తూ ఉండబట్టలేక రుచి ఎలా ఉంటుందో చూడాలని కూర సగం తినేసింది. ఇంతలో రైతు పనులు ముగించి, ఇంటికి వచ్చి భోజనానికి కూర్చున్నాడు. తన భార్య కూర వడ్డించింది. ఇదేంటి ఇంతే ఉంది ఇంకా సగం ఏమైంది అని అన్నాడు. రుచి ఎలా ఉందోనని సగం తిన్నాను అని భార్య అన్నది. రైతు కోపంగా అలా ఎలా తినేశావు అని అన్నాడు. అంతే రైతు భార్య ఇలా అని ఆ కొంచెం కూర కూడా నోటిలో వేసుకుని తినేసింది.

సుమతి(6వ తరగతి)

# ART TIME




V.N.V.Pavan kumar(9th class)



M.Byula Rani (3rd class)




Ch.Omkaari (2nd class)




U.Devi sai sree(8th class)




U.Harsha Vardhan(6th class)



Sk.Asifa(5th class)



The purpose of education is to make minds not careers

# HOUSES






















Entire primary section is divided into 4 houses. Satyam(Yellow), Shanti(Green), Daya(Pink), Prema(Blue). This is primarily to keep all students reminding them of the four pillars of our sanathana dharma Satyam, Shanti, Daya, Prema as enlightened by Sri Babuji Maharaj and to encourage intra and inter house competitions. Already activities like drawing competitions, Sports, Quizzes etc., are being conducted for these houses every Monday. Winners are being awarded.

# పేరెంట్స్ కాలమ్




T.Lavanya(Parent of T.Punarvi(L.K.G))

బంగారు యుగం లో
మహారాణినై నా బిడ్డల ఆనందం చూశాను
దొరల పాలనలో
దాసినై నా బిడ్డల వేదన చూశాను
సమర యోధుల చేతులలో
వారికి తోడై దొరలకు ఎదురు నిలిచాను
స్వాతంత్ర సంబరాలలో
నీతో చేతులు కలిపి నృత్యం చేశాను
దేశాన్ని నేను భారత దేశాన్ని నేను
నీ దేశాన్ని నేను.
రాణినై, దాసినై, యోధురాలినై
ఎందరో సమర యోధుల ప్రాణ త్యాగానికి
ఫలితాన్నై,నీకై నిలిచాను
నన్ను నిలిపే భారం నీదే, బాధ్యత నీదే,
నిర్ణయం నీదే.
దేశాన్ని నేను భారత దేశాన్ని నేను
నీ దేశాన్ని నేను.
ఉలి పోటుకు నిలిచిన అపురూప శిల్పంలా ఎందరో
వీరుల ప్రాణ త్యాగానికి గుర్తుగా మిగిలిన మన భారత
దేశాన్ని, సంస్కృతీ సాంప్రదాయల నెలవుగా నిలిపే
బాధ్యత మన భావి తరాలదే.

(నేటి బాలలే రేపటి పౌరులు )

B.Srilakshmi(Parent of D.DurgaCharan(7th class))

# టీచర్స్ కాలమ్

తెలుగు భాష క్రీస్తు పూర్వం 400 సంవత్సరాల నుండి వాడుకలో ఉంది. తెలుగు భాష ను మొదట తెనుంగు లేదా తెలుంగు అని పిలిచే వారు. తెలుగు భాష ద్రావిడ భాష కుటుంబానికి చెందినది. 2012 లో నిర్వహించిన ఒక సర్వే లో ప్రపంచం లోనే రెండో ఉత్తమ లిపిగా తెలుగు భాష ఎంపిక అయింది. తెలుగు భాషకు అజంతా భాష అనే పేరు కూడా ఉంది. సామెతలు ఎక్కువగా ఉన్న భాష గా తెలుగు గుర్తింపు పొందింది. బ్రౌన్ దొర కూడా మన భాషను గూర్చి పొగడుట మన తెలుగు వారి, తెలుగు భాష యొక్క గౌరవం. శ్రీ కృష్ణ దేవరాయలు తెలుగు భాష కు కవితా కర్పూర నీరాజనం అందించారు. తెలుగు భాష కోకొల్లలుగా కొత్త పదాలను తనలో కలుపుకుంది. తెలుగు కు గల హృదయ వైశాల్యం అనన్యం. తెలుగు, సంస్కృత పదాలు క్షీర నీర న్యాయం లో కలిసి పోతాయి. అదే తెలుగు భాష విశిష్టత.

వి.సునీత

అనితర సాధ్యమైన ఈ పద్యం 14వ శతాబ్దం లో ఒక మహా కవి చెప్పినటువంటిది. దీని విశేషం ఏమిటంటే ఈ పద్యం కుడి నుంచి ఎడమకు చదివినా ఎడమ నుంచి కుడికి చదివినా అర్థం వస్తుంది.

||తంభూసుతాముక్తిముదారహాసం
వందేయతోభవ్యభవందయాశ్రీ||
||శ్రీ యాదవంభవ్యభతోయదేవం
సంహారదాముక్తిముతాసుభూతం||

పై శ్లోకాన్ని ఎడమ నుంచి కుడికి చదివితే శ్రీ రామ కథ అవుతుంది. దాని అర్థం ఎవరైతే సీతను రక్షించారో, ఎవరి చిరు నవ్వు మనోహరంగా ఉంటుందో, ఎవరి అవతార విశేషం పరమ అద్భుతమో, ఎవరి నుంచి అయితే దయ అనే వర్షం అన్ని చోట్లకు వర్షిస్తుందో అట్టి శ్రీ రామునికి నమస్కరిస్తున్నాను.

ఇక కుడి నుంచి ఎడమకు చదివితే శ్రీ కృష్ణుని కథ అవుతుంది. దాని అర్థం శ్రీ యాదవ కులంలో ఆవిర్భవించిన సూర్యచంద్రులకు పాత్రోధారమైన, పూతనను సంహరించిన, సకల సృష్టికి ఆత్మ అయినట్టి శ్రీ కృష్ణునికి నమస్కరిస్తూ ..

వి.అనసూయ

## Answers

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| C | A | O | T | P | A | J | H | B | C | D | E | R | T | T | V |
| A | R | G | E | N | T | U | M | G | G | D | E | E | H | Y | B |
| R | D | L | S | O | S | M | K | F | V | N | A | F | A | R | T |
| B | C | M | U | I | D | H | C | H | D | A | C | S | S | T | E |
| O | G | N | W | K | F | U | U | S | V | T | T | B | S | F | N |
| N | F | P | V | A | G | D | P | F | Q | R | I | Q | I | A | S |
| B | E | R | Y | L | H | I | R | L | A | I | N | C | U | S | S |
| F | G | Q | X | I | J | P | U | N | W | U | I | E | M | Z | I |
| E | I | A | Z | U | K | L | M | D | W | M | U | V | F | W | N |
| R | H | U | Q | M | Z | L | J | X | S | R | M | D | G | D | E |
| R | J | R | R | W | U | X | M | K | S | D | F | W | V | S | N |
| U | L | U | E | Y | C | N | N | C | F | G | E | E | N | M | H |
| M | K | M | R | T | V | B | J | V | F | C | V | V | B | G | F |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | R | A | B | B | I | T | | | |
| F | O | X | | | | | | | |
| | C | | | | | | | | |
| | K | I | N | G | C | O | B | R | A |
| | P | | | | | | | A | |
| | Y | | | | | | | T | |
| | T | | | | | | | | |
| | H | Y | E | N | A | | | | |
| | O | | | | | | | | |
| S | N | A | I | L | | | | | |
| | | | | E | | | | | |
| | | | | O | | | | | |
| | | | | P | I | G | | | |
| | | | | A | | O | | | |
| | | | | R | | R | | | |
| | | | | D | | R | | | |
| | | | | | | I | | | |
| | | | | | | L | I | O | N |
| | | | | | | L | | | |
| | | | | | | A | | | |

1.Siddhartha
2.Pavapuri
3.Himalayas
4.Babur
5.Godavari

1. టెన్నిస్
2. వరంగల్
3. గొర్రె
4. పులికాట్
5. టాటా
6. మార్షల్ ఆర్ట్స్
7. హుద్ హుద్
8. సురవరం ప్రతాప రెడ్డి
9. నేపాల్
10. రవి శాస్త్రి



అవసరాలు కొత్త దారులను వెతికితే..అనుభవాలు కొత్త పాఠాలను నేర్పుతాయి.

## భర్తృహరి సుభాషితాలు

1 తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు
దవిలి మృగతృష్ణ లో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
చేరి మూర్ఖుల మనసు రంజింపరాదు

భావం - ఎంతో ప్రయత్నించి ఇసుక నుండి నూనెను తీయవచ్చు, ప్రయత్నిస్తే ఎండమావి లో నీరు త్రాగవచ్చు. ఎక్కడైనా తిరిగి కుందేలు కొమ్ము సాధించవచ్చు. కానీ ఎన్ని ఉపాయాలు పన్నినా మూర్ఖుని మనసు మాత్రం మార్చలేము.

## EVENTS 21-22



National Library week



Visit to Nagarjuna University Library



Vasantha Panchami– Saraswathi Pooja



Karthika Vanabhoja-

## NEXT YEAR

### మా నిబద్ధత (Commitments)

- సృజనాత్మకతకు పెద్దపీట.
- పఠనాసక్తి అభివృద్ధి.
- **Hands on experience in science activities & experiments.**
- **Sports, events, competitions and many more for all round development.**

SHKVPB TRUST School, Sri Kali Gardens, Nambur –522508
E-mail : shkvpbrschool@gmail.com, Phone.Nos :9618702636,9502342424